తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
1 మే 2024

పేజీలు : 08

Follow :



# ఎస్సీ వర్గీకరణ నరేంద్ర మోడీ ప్రభుత్వంతోనే సాధ్యం

- మాదిగలంతా కమలం పువ్వు గుర్తుకే ఓటెయ్యాలి
- కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 30 (జనం సాక్షి) ఎస్సీ వర్గీకరణ బిల్లు భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు మంగళవారం వికారాబాద్ పట్టణంలోని హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన దళిత మోర్చా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం దళితులను పూర్తిగా విస్మరిగ్గిందని ఆయన ఆరోపించారు మాదిగలను అనగా తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రతి ఒక దళితులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు తెలంగాణ ఏర్పడిన తర్వాత దళిత ముఖ్యమంత్రి చేస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి వాగ్దానాన్ని మరిచిపోయారని ఆయన ఆరోపించారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మాదిగలందరూ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బలపరిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన స్తుతించారు మాదిగలకొరక్షణ కలగాలంటే భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు దేశంలో మొత్తం బిజెపి గాలి వేస్తుందని ఈసారి 400 స్థానాలు కైవసం తీసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో కాశ్మీర్ తో సహా అన్ని రాష్ట్రాల్లో బిజెపికి మద్దతు పలుకుతున్నాయని ఆయన అన్నారు ప్రపంచవ్యాప్తంగా కరోనా సమయంలో వ్యాక్సినేషన్ ఉచితంగా పంపిణీ చేసి ప్రపంచ ప్రజలకు మేలు చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అని ఆయన కొనియాడారు దేశ ప్రజలు ఆకలితో అలమట్టించకూడదని ఉద్దేశంతో ఉచిత రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన స్తుతించారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరెడ్డి మహాజన్ సోషల్ పార్టీ అధ్యక్షుడు పి ఆనంద్ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి సీనియర్ నాయకులు పండుగౌడ్ నవీన్ కుమార్ సీనియర్ నాయకుడు వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు కోటిపల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని దళితులు మాదిగలు చిగుళ్లపల్లి గ్రౌండ్లో మాదిగ సామాజిక వర్గం నాయకులు అనంతరం సమావేశం అయ్యారు



# ప్రదాని మోడీ మోసగాడు

- బిజెపి పదేండ్లలో 10 మోసాలు చేసింది
- ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నరసింహారావు
- అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా..
- కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి
- సిపిఎం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (జనంసాక్షి)** ప్రధాని మోడీ మోసగాడు అని, బిజెపి గడిచిన 10 ఏండ్లలో 10 మోసాలు చేసింది అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ ➤ మిగతా 2లో..



### కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు

# ఆకర్షితులై పార్టీలో చేరికలు

- కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 30(జనంసాక్షి) కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తాండూరు పట్టణంలోని 8వ వార్డు మరియు 22వ వార్డుకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరారు. వారికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారేంటి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీలో చేరిన నాయకులు మహిళలు తదితరులు ఉన్నారు.

# కొండాకు ఓటు వేస్తే కొండంత కష్టాలు

## ప్రజలకు చిక్కడు దొరకడు..

- కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నారు..
- ఆగస్టు 15న రుణమాఫీ కాకపోతే స్థానిక ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా?
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.




**తాండూరు ఏప్రిల్ 30(జనంసాక్షి) :** కొండాకు ఓటు వేస్తే కొండంత కష్టాలు వస్తాయని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మంగళవారం యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో పొలాలు ఎండిపోతూ, తాగునీరు లేక ప్రజలు అల్లాడుతుంటే తాండూరు నీళ్లు కొడంగల్‌కు తీసుకెళ్తుంటే స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారు.ఈ ఎన్నికల్లో ➤ మిగతా 2లో..

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

- వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట ఏప్రిల్ 30 (జనం సాక్షి) :** చెవల పార్లమెంట్ అభ్యర్థి రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని వికారాబాద్ నియోజకవర్గం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మోమిన్ పేట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రోడ్ షో కార్నర్ మీటింగ్ లో వికారాబాద్ నియోజకవర్గ ➤ మిగతా 2లో..

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



శాసనసభ్యులు కుమార్ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, నరేంద్ర మోడీ నయవంచకుడని, మోడీ మాట విని బిజెపికి ఓటు వస్తే మన జీవితాలను కోల్పోవాల్సి వస్తుందనిఅన్నారు. నన్ను గెలిపించినట్లే కమిట్మెంట్ తో పనిచేసే రంజిత్ రెడ్డిని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదవ్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జిల్లా పార్టీ నాయకులు నవాబుపేట నరోత్తం రెడ్డి పిల్లారం మహిపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ మహంతి స్వామి మహేందర్ రెడ్డి ఆజం కోఆప్షన్ సభ్యులు ఎం.డి బుర్హాద్ పటేల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి రుక్మారెడ్డి కోస్గి సురేందర్ రామకృష్ణారెడ్డి మాజీ ఉప సర్పంచ్ మల్లారెడ్డి ఎంపిటిసి సభ్యులు ప్రతాప్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ ఎండి ఆసిఫ్ మొహమ్మద్ అస్లాం సిరాజుద్దీన్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఈ వెంకటేశం మాన్నయ్య వెంకట్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్‌లో వాడిపోతున్న గులాబీ రాలిపోతున్న రెక్కలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30 ( జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గులాబీ దళం రెక్కలు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో బిఆర్ఎస్ నుండి వలసల జోరు ఊపందుకుంది. రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీ సాధించిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ లో ఉన్నప్పటికీ వలసల పర్వం ఆగడం లేదు. ఆ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ లోకి, బిజెపిలోకి నాయకులు కార్యకర్తలు వెళ్లిపోతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం విధితమే. ఆమెతోపాటు కార్పొరేషన్ లో పలువురు కార్పొరేటర్లు ఆమె వెంట నడిచారు. సీనియర్ నాయకుడు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంచిపట్టున్న కొలను శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్న నాటి నుండి నిజాంపేట్ లో బిఆర్ఎస్ నుండి పలువురు నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంట కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, మేయర్ నీల గోపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడడంతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ప్రజలలో మంచి పట్టున్న నాయకులు వెళ్లిపోవడం తీరని లోటుగా భావించవచ్చు. అసెంబ్లీ ఎన్నికలలో నిజాంపేట్ కార్పొరేషన్ నుండి బి ఆర్ ఎస్ పార్టీకి భారీ మెజార్టీ లభించిన ప్రస్తుతం నెలకొన్న రాజకీయాల దృష్ట్యా మెజారిటీ పునరావృతం అయ్యే పరిస్థితి లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో సైతం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్, బిజెపి ల లో చేరడం బి ఆర్ ఎస్ పార్టీకి మరింత నష్టం కలిగించే అంశంగా మారనుంది. తాజాగా గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపి కండువా కప్పుకోవడంతో గులాబీకి తీవ్ర నష్టం జరగనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అత్యధిక మెజార్టీ సాధించిన నియోజకవర్గ ఎమ్మెల్యే తన ప్రాబల్యాన్ని కాపాడుకోవడం లో ఎంతవరకు విజయం సాధిస్తాడు అనే అంశం చర్చిని అంశంగా మారింది. ఏది ఏమైనా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు ఓటమి పై కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఓటర్ల ప్రభావం స్పష్టంగా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుందాం



**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కుందామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు మంగళవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి రాబోవు పార్లమెంటరీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌లిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోపాల్, ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సంతోష నర్సింలు, సీనియర్ నాయకులు మేక చంద్ర శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు కిషోర్, ముర్తుజా అలీ, సోషల్ మీడియా మల్లేష్, యూత్ అధ్యక్షులు గిరీష్ కొఠారి, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి భారీ మెజారిటీ ఇవ్వాలి

### గ్రామాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్, ఏప్రిల్ 30 (జనం సాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నవల్గా,కాశీంపూర్,మంతట్టి గ్రామలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను రుణమాఫీ,రైతు బంధు,ఆరు గ్యారంటీలపై రైతులు నిలదీయండి,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దు.కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు.అదేవిధంగా బిజేపి పార్టీకి ఓటు వేస్తే గ్రామాలకు, రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు.రెండు దఫాలుగా ఎంపీలుగా ఉన్న వ్యక్తులు తాండూరు ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలి.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,వైస్ ఎంపీపీ జెడల అన్నపూర్ణ,అశోక్ గౌతమ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాకు ఓటు వేస్తే కొండంత కష్టాలు

రైతులు మరోసారి తప్పు చేయద్దన్నారు.బీఆర్ఎస్ హయాంలో సబ్బండ వర్గాల సంక్షేమమే దేహంగం ముందుకు సాగామని గుర్తు చేశారు. లోక్ సభ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాన్' లో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్ల సందడి

**- అభిమానులతో ముచ్చట్లు**
**- స్టోర్లో షాపింగ్ చేసిన క్రికెటర్లు**

హైదరాబాద్, ఏప్రిల్ 30
సన్ రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన స్టార్ క్రికెటర్లు కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఉన్న ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'రాన్' లో మంగళవారం సందడి చేశారు. సన్ రైజర్స్ హైదరాబాద్ రాన్ కు అధికారిక భాగస్వామి. స్టార్ క్రికెటర్లు హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీష్ కుమార్ రెడ్డి,జయదేవ్ ఉనద్కత్, టీ నటరాజన్‌లు అభిమానులతో ఆత్మీయంగా మాట్లాడారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఎంతో ఉత్సాహంగా సమాధానాలు చెప్పారు. అనంతరం క్రికెటర్లు షాపింగ్ చేశారు. తమకు కావాల్సిన దుస్తులు తీసుకున్నారు. క్రికెటర్లు షాపింగ్ కు విచ్చేశారని తెలియడంతో క్రికెట్ అభిమానులతో ఆ ప్రాంతం సందడిగా మారింది. అభిమానులతో రాన్ కిక్కిరిసిపోయింది. తమ అభిమాన క్రికెటర్లను చూసి పులకించిపోయారు. సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. రాన్ లో లేటెస్ట్ కలెక్షన్లు స్టోర్ కు విచ్చేసిన వారిని ఎంతగానో ఆకర్షించాయి.

# ప్రదాని మోడీ మోసగాడు




సభ్యులు డిజి నర్సింహ రావు అన్నారు. సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్‌ఏ.ఎస్.రావు నగర్ లోని అనుపురం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డిజి.నర్సింహ రావు మాట్లాడుతూ.. 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూ కాశ్మీర్ ను రాష్ట్రంగా ప్రకటించాం, మాకు ఈ ఎన్నికల్లో 370 సీట్లు ఇవ్వండి అని అడుగుతున్నారు అన్నారు. 400 స్థానాలు ఇస్తే గత పదేళ్ల కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తామని బిజెపి మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు అన్నారు. మోడీ ముఖం చూసి ఓట్లు వేయండి అని బీజేపీ ప్రధాని జపం చేస్తుంది తప్పితే, గత పది ఏండ్లలో వారు చేసిన అభివృద్ధి, పరిష్కరించి సమస్యల గురించి మాట్లాడటం లేదు అన్నారు. గడిచిన పది ఏండ్లలో అన్ని రకాల ధరలు పెరిగాయి అన్నారు. 2022-23లో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఏడాది పాటు నిరసన తెలియజేసినట్టు తెలిపారు. ప్రజల ఆదాయం పెరగడం లేదు కానీ, ధరలు మాత్రం స్థిరంగా పెరుగుతున్నాయి అన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. 400 సీట్లు వస్తాయి అని బీజేపీ చెబుతున్నా, గ్రౌండ్లో అలాంటి పరిస్థితి లేదు అన్నారు. నార్త్ ఇండియా లో సీట్లు తగ్గుతున్నాయి కాబట్టే, సౌత్ ఇండియాకు చెందిన స్వామి నాథన్ కు భారతరత్న ఇచ్చినట్టు చెప్పారు. ఏడాదికి 2 కోట్ల చొప్పున పది ఏండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారరా..? అని ప్రశ్నించారు. కరోనలో 27లక్షల ఉద్యోగాలు తీసివేసినట్టు తెలిపారు. ప్రశ్నిచే వారిని 1025 మందిని జాతి వ్యతి రేకులుగా ముద్ర వేసి, మని ల్యాండరింగ్ కేసులు పెట్టి, ఇప్పటి వరకు ఛార్జి షీట్ వేయలేదు అన్నారు. బిజెపి రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తోంది అన్నారు. హిందు దేశంగా మార్చడానికి కుట్ర బిజెపి చేస్తుంది అన్నారు. 10 ఏండ్లలో 10 మోసాలపై త్వరలోనే పుస్తక రూపంలో రాబోతుంది అన్నారు. 2022 వరకు అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు అని, మళ్ళీ 3 కోట్ల ఇండ్లు ఇస్తామని మోసపురితపు హామీలు ఇస్తుంది అన్నారు. రూ.450 కోట్లతో మోడీ, రూ.100 కోట్లతో కేసీఆర్ ఇండ్లు ఎలా కట్టుకున్నారు అని ప్రశ్నించారు. బిజెపి, మోడీని తుడిచి పెట్టాలి అని పిలుపునిచ్చారు.

**అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా..**
**- మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి**

తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి అండగా ఉంటాను అని అన్నారు. ప్రజల్లో ఉండే వారికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరగలేదు అన్నారు. డబుల్ బెడ్ రూం, దళిత బంధు అర్హులక్కు ఇవ్వలేదు అన్నారు. అహంకారం తోనే గత ప్రభుత్వం ఓడిపోయింది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్యాయాలు, మోసాలు జరిగాయి అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాణి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే లు లేరని, ఎంపీ ని గెలిపిస్తే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. బిజెపి అభ్యర్థి ని గెలిపిస్తే విఐపి లకు మాత్రమే అపాయింట్ మెంట్ ఇస్తారు.. అదే నేను గెలిస్తే అందరిని కలుస్తా అన్నారు.

**సీపీఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం**

తెలంగాణ రాష్ట్రంలో 17 స్థానాల్లో ఒకటి భువనగిరి స్థానం సిపిఎం గా పోటీ చేస్తున్నాం మిగతా 16 స్థానాలు బిజెపిని ఓడించడం కోసం కాంగ్రెస్ కి 16 స్థానాల్లో మద్దతు ప్రకటిస్తున్నాం. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో బిజెపిని ఓడించడం కోసమే కాంగ్రెస్ కి మద్దతు ప్రకటిస్తున్నామని ప్రకటించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ పరిశ్రమలన్నీ ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేయగలరు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ నిరసన చేసిన కూడా జైలుకి పంపించడం జరుగుతుందన్నారు. మేధావులు ప్రజలు సిపిఎం నాయకులు ఎవరు ప్రశ్నించిన జైలుకి పంపించడం సిగ్గుచేటు అన్నారు. బడాబడా కార్పొరేట్ కంపెనీల నుండి బిజెపి పార్టీ డబ్బులు ఇస్తున్నారని తెలియజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు కోసం సిపిఎం పార్టీగా కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ సమావేశంలో సిపిఎం హైదరాబాద్ కార్యదర్శి ఎం,శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, జె.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, ఎం.వినోద, చింతల యాదయ్య, హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు, జి.శ్రీనివాసులు, రాథోడ్ సంతోష్, కే.లక్ష్మణ్, ఐ.రాజశేఖర్, వెంకట్రామయ్య, వరప్రసాద్, ఎం.శంకర్, ఎన్.శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

**కడ్తాల్ ఏప్రిల్ 30(జనంసాక్షి):** కడ్తాల్ మండల పరిధిలోని మక్తమాదారం వెంచర్,లొ గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్ఐ వరప్రసాద్ మంగళ వారం తెలిపారు.మృతుడికి సుమారు 45, సంవత్సరాలు ఉంటాయని భావిస్తున్నారు. సోమవారం రాత్రి మృతుడు మరణించిన పిదప పెట్రోలు పోసి కాల్చి పడవేసినట్లు ఉన్నదని తెలిపారు.మృతుని శరీరం పైన బ్రౌన్ కలర్ ఈసా కంపెనీ కి చెందిన ఫుల్ అండర్వేర్ కలదు,మరియు కింది దవడ వరుసలో సందుపండ్లు ఉన్నట్టు కనబడుతు న్నదని తెలిపారు. మక్తమాదారం గ్రామ పంచాయతీ సెక్రటరీ నేనామతు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తించినట్లయితే కడ్తాల్ ఎస్సై వరప్రసాద్ ఫోన్ నెంబర్ 8712568298.కు సమాచా రాన్ని తెలుపగలరని అన్నారు.

## టెన్త్ లో ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

**ప్రతి సంవత్సరంలా మండల్ టాపర్‌గా నిలిచిన చేవెళ్ళ మోడల్ స్కూల్ విద్యార్థులు.**

**చేవెళ్ళ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర టెన్త్ బోర్డు 2023-24 పదవ తరగతి ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ చేవెళ్ళ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతి సంవత్సరం విడుదలైన ఫలితాలలో మండలంలో ప్రథమ స్థానంలో నిలుస్తూ...కొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. 10 జీపీఏ ఇద్దరు సాధించగా 9 పాయింట్ కన్నా ఎక్కువ జీపీఏ 20 మందికి పైగానే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. విడుదలలైన ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు ఓగ్గు జోష్నా 10/10, సాయి మనోజ్ఞ 10/10, సాయి గాయత్రి 9.8, వర్షిత 9.8, మధువర్ధన్ 9.7, శ్రీవాణి 9.7, భార్గవి 9.7, స్వాతి 9.5, శ్రీజ 9.5, అతియా 9.5 ర్యాంక్స్ సాధించారు. స్కూల్ ప్రిన్సిపాల్ టెనవతి ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## టిఆర్ఎస్ ప్రజల నుంచి సానుకూల స్పందన



**టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్.**

**కాప్రా, ఏప్రిల్ 30 (జనంసాక్షి)** మల్కాజ్గిరి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపి ధ్యేయంగా చర్లపల్లి డివిజన్ ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రజల నుంచి విశేష స్పంద న లభిస్తుందని సీనియర్ నాయకుడు నేమూరి మహేష్‌గౌడ్ అన్నారు. ప్రచారం లో భాగంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తుంద న్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు తమ అసంతృప్తిని వెలగకుతున్నారు

# "మహా మనిషి ఏఎస్ రావు" టెలి ఫిలిం ఆవిష్కరణ...



**కాప్రా, ఏప్రిల్ 30 (జనంసాక్షి)** పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు జీవితంపై నిర్మించిన "మహా మనిషి ఏఎస్ రావు" టెలి ఫిలిం ను డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని హెూమీ జే బాబా కమ్యూనిటీ హాల్ లో ఆవిష్కరించి, ప్రదర్శించారు. అంతకుముందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్ రావు జీవిత చరిత్రను ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ డాక్యుమెంటరీ నిర్మించామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ బివి రాఘవులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, దాశరధి ఫిలిం సొసైటీ అధ్యక్షులు ఎస్ వినయ్ కుమార్, విజ్ఞాన దర్శిని సంస్థాపకులు టి. రమేష్, మోగల్లు వాస్తవ్యులు బి. బలరాం, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి చారి, డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గౌడుగు యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థినీ గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుని తీరుతాం

**డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



చేవెళ్ల, ఏప్రిల్ 30(జనంసాక్షి) : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, ఆలూరు మాజీ సర్పంచ్ అనంతరాములు గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఆలూరు గ్రామంలో చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించుకుని తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు. బిజెపి బి %శ్రీ%ఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేటట్టు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో మంచి స్పందన వస్తుందన్నారు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు చెప్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంటయ్య గౌడ్, , మాజి సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ గుండాల రాములు, బండారి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధాని మోడీ

**భారీ మెజార్టీతో ఈటెల రాజేందర్ గెలవబోతున్నారు : చైర్మన్ చంద్రారెడ్డి**



**కీసర, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీకి బిఆర్ఎస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు దమయంతి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సమక్షంలో బిజెపి చేరారు. చైర్మన్ చంద్రారెడ్డి ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపి సిద్ధాంతలు, బీజేపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కాల సురేష్, మోహన్ రెడ్డి, జంగారెడ్డి, రాకేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి నిర్మాణానికి చేయుత

**రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ జెడ్పిటిసి దశరథ నాయక్**



**కడ్తాల్ ఏప్రిల్ 30(జనంసాక్షి):** కడ్తాల్ మండల కేంద్రంలోని రెండవ వార్డుకు చెందిన మంగళపల్లి మహేష్ ఇంటి నిర్మాణానికి కావలసిన 30 సిమెంట్ బస్తాలను రాధా కృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం పేద కుటుంబానికి ట్రస్ట్ చైర్మన్,జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని నిరుపేద కుటుంబాలకు ట్రస్ట్ నుండి ఎల్లవేళలా మా సేవలు కొనసాగుతాయని అదేవిధంగా రాబోవు కాలంలో మరింత విస్తృతంగా మా సేవలను ప్రతి నిరుపేద కుటుంబాలకు,ప్రతి ఇంటికి సేవ చేసే విధంగా మా సేవలను ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షులు బాలకృష్ణ,పవన్,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కొప్పు కృష్ణ,నాయకులు నరేష్ యాదవ్,కంబాలపల్లి అంజి,సురేష్,మహేష్,రాజశేఖర్,శ్రీకాంత్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**మల్కాజిగిరి,ఏప్రిల్ 30(జనంసాక్షి) :** హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల సహకారంతో నేరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని రేణుక నగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.

# కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అధిక మెజారిటీతో గెలిపిలిపించుకుంటాం

- **అమ్ముడు పోయిన అవకాశవాద సర్పంచులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్న మాజీ జెడ్పిటిసి మంగలి బాలరాజ్**



**చేవెళ్ల ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు పెద్దల ప్రభాకర్ అధ్యక్షతన చేవెళ్ళ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ నేత కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో ఊరెళ్ల గ్రామం దాని అనిబంధ మొండివాగు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును అధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ... హస్తం పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. నాలుగు నెలలు గడిచిన రైతు 2లక్షలు ఋణమాపి చేస్తామన్న హామీకీ అతిగతి లేదన్నారు. అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి హస్తం పార్టీ శాసనసభ ఎన్నికల్లో లబ్ధి పొందిందన్నారు. వంద రోజుల్లో 6గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేయడమే కాకుండా ఇప్పుడు ఆగష్టు 15న రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతుందన్నారు. హస్తం పార్టీ ఇచ్చిన హామీలు అడుగంటి అమలుకు నోచుకోక వాయిదాల పర్వం కొనసాగుతుందన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో సుదీర్ఘమైన చరిత్రత్మకమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఒక్క కేసీఆర్ కే కిందన్నారు. రాష్టంలో ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు సజీవంగా దర్శనమిస్తున్నాయన్నారు. మిషన్ కాకతీయ మిషన్ భగీరథ ఒంటరి మహిళాలకు వృద్ధులకు పెన్షన్ కళ్యాణ లక్ష్మి మైనారిటీలకు షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా...చరిత్ర ఆత్మకమైన పథకాలన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ రావు ముదిరాజ్ మచ్చలేని నాయకుడిని 96 బిసి కులాలను ఒక దాటికి తెచ్చి తన భుజాన మోస్తున్నారన్నారు. కాసాన్ని గెలుపు బీసీలకు మలుపు అన్నారు. చేవెళ్ల నుంచి కాసానేని పార్లమెంటుకు పంపితే వెనుకబడిన బీసీల ప్రజల గొంతుకై పార్లమెంట్లో బిసిల గళం వినిపిస్తారన్నారు. చేవెళ్ల మాజీ జడ్పిటిసి మంగలి బాలరాజు మాట్లాడుతూ...బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలన్నారు. ఉద్యమ టిఆర్ఎస్ పార్టీ ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తునిచ్చిందన్నారు. కొందరు అధికారంకు దూరమయ్యా మని పార్టీ మారుతున్నారని వారంతా డబ్బులకు అమ్ముడుపోయిన మనుషులని వారితో పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. నాయకులు ఎన్ని పార్టీలు మారినా...నిజమైన కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారన్నారు. హస్తం పార్టీ 100 రోజుల గడువుతో తాకత్కు మించిన హామీలు ఇచ్చి శాసనసభ ఎన్నికల్లో లబ్ధి పొందిందన్నారు. ఆ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. రాష్ట్రంలో బిజెపి టీఆర్ఎస్కు మధ్య పోటీ ఉందని కాంగ్రెస్ పార్టీ మూడో స్థానానికి పరిమితమైందన్నారు. హస్తం పార్టీకి అమ్ముడుపోయిన అవకాశవాద సర్పంచులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ సర్పంచ్ ఊరడి నరసింహులు, శేరి రాజు, మాజీ ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్, చందు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బుర్ల మహేష్, మద్దెల చింటు, టిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, ఇనాయత్, గడ్డమీద శేఖర్, వెంకటేష్, జనార్ధన్, మల్లేష్, బలు, వెంకట్, జనార్ధన్, ఎల్లయ్య, పలుగుట్ట శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, సత్తయ్య,రాజు,మోబిన్, ఉరడిరామ్ ప్రసాద్,సంజీవయ్య,ప్రవీణ్, విటలయ్య, మంగలి యాదయ్య, మహమూద్, అజీస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలి

**• తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్**



**మొయినాబాద్,ఏప్రిల్ 30(జనం సాక్షి):** లోక్సభ ఎన్నికల్లో చేవెళ్ల స్థానం నుంచి గెలుపు కాంగ్రెస్ పార్టీ సత్తాచాటేలా ఉండాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నక్కలపల్లి గౌరీ సతీష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలో గల చేవెళ్ల ఎంపీ రంజిత్రెడ్డి వ్యవసాయ ఎ క్షేత్రంలో మండల బూత్ లెవల్ సభ్యులకు సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఇంకా పది రోజులే ఉందని సమయం దగ్గరపడుతున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని నాయకులు మీమీ గ్రామాల్లోనే అందరు కలిసి ఉదయం, సాయంత్రం డోర్ టూ డోర్ ప్రచారం జోరుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గెలుపే లక్ష్యంగా సత్తాచాటాలని ఎంపీ రంజిత్రెడ్డికి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. చేవెళ్ల గడ్డపై రంజిత్రెడ్డికి అధిక మెజార్టీ తీసుకురావాలని ఇందుకు గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ తీసుకువస్తే గ్రామ, మండల, అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయికి వస్తుందని అన్నారు. ఏది ఏమైనా నాయకులు, కార్యకర్తలు కష్టపడితేనే గెలుపు మెజార్టీ సత్తా చూపించగలుగుతామన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు టిల్లు, మంగలి అంతయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మర్రి రవిందర్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, కనకమామిడి బాలకృష్ణారెడ్డి, కంజర్ల శివయ్య, మాడి వెంకట్రెడ్డి, నాయకులు, బూత్ లెవల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు

**సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు**



**తాండూరు ఏప్రిల్ 30(జనంసాక్షి) :** నేటి నుండిమే6వ తేదీ వరకు పట్టణంలో ని ప్రభుత్వ నంబర్.1 పాఠశాలలో పార్లమె ంటు ఎన్నికలలో విధులు నిర్వహించబోయే ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు పిఓ ,ఎపిఓ ,ఓ.పి.ఓ లు 1276 మంది కేటాయించారు. 277 పోలింగ్ స్టేషనులకు గాను వీరు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ స్కూళ్ళ హవా

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30(జనం సాక్షి) పది ఫలితాల్లో యాచారం మండలం పరిధిలోని ప్రభుత్వ స్కూళ్ళ విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఫలితాల్లో గున్ గల్ మోడల్ స్కూల్, మాల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులు 9.8 జిపిఏ సాధించి మండలంలోని మొదటి స్థానంలో నిలిచారు. మండల పరిధిలోని నందివన పర్తి 9.5, గున్ గల్ 9.2, చింతపట్ల 8.7, మేడిపల్లి నక్కర్త 8.5, యాచారం 8.8, చిన్నతుండ్ల 8.7, నల్లవెల్లి 8.7, కొత్తపల్లి 8, కేజీబీవీ యాచారం 8.7, కుర్మిద్ద 8.2 చొప్పున జిపిఏ సాధించారని ఎంఈఓ వెంకట్ రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా బాలురు 73.2 శాతం, బాలికలు 81.2 శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. 500 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 386 మంది పాసయ్యారని ఎంఈఓ వివరించారు. 9.8 జిపిఎస్ సాధించిన మాల్, గున్గల్ మోడల్ స్కూల్ విద్యార్థులను ఎంఈఓ అభినందించారు.

## మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుంది



**మల్కాజిగిరి,ఏప్రిల్ 30(జనంసాక్షి) :** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో దేశంలోని పేద ప్రజలకు న్యాయం జరిగిందని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి జమున పేర్కొన్నారు. ఆనంద్ బాగ్ లోని బృందావన్ గార్డెన్ లో వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఏర్పాటుచేసిన మహిళా సమ్మేళన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ,ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని ఆలోచించి ఓటు వేయాలని కోరారు.మహిళా సాధికారత కోసం మహిళలంతా పోరాటం చేయాలని మీకు అండగా మేముంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వీకె మహేష్,ఉమ మహేశ్వరీ,ఓం ప్రకాష్,ఉడత నవీన్,నీలం శ్రీనివాస్,సుశీల,అంజలి, సాయి సురేష్,శ్రీకాంత్,జగదీష్ చారీ,నరేందర్,శివ,చారీ,వెంకటేష్, జ్యోతి,సుమలత పాల్గొన్నారు.

## మధు యాష్కీ గౌడ్ని కలిసిన :మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 30 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంలో ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మల్ రెడ్డి రామ్ రెడ్డి , యస్ వి కృష్ణ ప్రసాద్ , జక్కిడి ప్రభాకర్ రెడ్డి , వజీర్ ప్రకాష్ గౌడ్ , దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు

## నేడు జరిగే మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**

**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 30 (జనం సాక్షి)** నేడు ప్రపంచవ్యాప్తంగా జరిగే మేడే ఉత్సవాలలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ కోరారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ దేశంలో ఎనిమిది గంటల పని విధానం ఎర్రజెండా పోరాటంతోనే సాధ్యమైందని గుర్తు చేశారు. కార్మికుల హక్కులు మేడే రోజున అమల్లోకి వచ్చాయని తెలిపారు. గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరిపి ఎర్రజెండా ఎగరేయాలని కోరారు. నేడు జరిగే మేడే ఉత్సవాలలో కార్మిక లోకం పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ఈటెల రాజేందర్ను గెలిపించాలి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 30 (జనం సాక్షి) :** చైతన్యపురి డివిజన్ లో ప్రభాత్ నగర్ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కొరకు స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా ప్రచారం చేయడం జరిగింది. స్థానికులను కలిసి మోడీ పాలన గురించి వివరించి , మల్కాజిగిరి లో ఈటలను గెలిపించాలని,ఈ సారి దేశంలో 400 కు పైగా సీట్లు సాదిస్తే భారత్ లో పరిష్కారం కాని ఎన్నో సమస్యలు పరిశ్కరించడం జరుగుతుంది అని తెలిపా రు. ఈ ప్రచారంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్ యాదవ్ , జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్, రాంమోహన్,కులదీప్, యశోద, జానకి , వెంకటరమణ మొదలగు వారు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి
# రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేత

**గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (జనం సాక్షి) :** బాధిత కుటుంబానికి రూ.పది వేల రూపాయలను పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆర్థిక సహాయం అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం,మాల్ గ్రామానికి చెందిన దేరంగుల బస్మయ్య కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇటీవల మరణించారు.మిత్రుల ద్వారా ఆ విషయాన్ని తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు మంగళవారం రోజు మాల్ గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.దీంతో బస్మయ్య కుటుంబ సభ్యులు పగడాల ముత్తుకి ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ముత్తు పునరుద్ఘాటించారు.ఈ యొక్క కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్,హర్షవర్ధన్ రెడ్డి,పల్లపు విజయ్,దేరంగుల రాజేష్,హనుమంతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



**శామీర్ పేట (జనం సాక్షి ) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న దానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం తరపున అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మండల కార్యకర్తకు వికారాబాద్ జిల్లా మోర్చా కార్యదర్శి



**దౌల్తాబాద్ (ఏప్రిల్ 30,(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా లోని దౌల్తాబాద్ మండల గోకపసల్వద్ గ్రామాన్ని చెందిన పొత్తుల బుగ్గప్పను బీజేపీ పార్టీ లో నిబంధన నిజాయితీ చిత్తశుద్ధితో పనిచేస్తారని కార్యకర్తలు కమిటీ సభ్యులతో కలిసి అన్ని కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చెప్పడం వారి సమస్యలు తీర్చడం ద్వారా పార్టీ అయన అన్ని వర్గాల్లో పార్టీ మరింత బలోపేతం చేస్తారని భావిస్తూ భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శిగా పి.బుగ్గప్ప నియమించినట్టుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు.

## భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్గా విజయ్ నాయక్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (జనం సాక్షి)** భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా అడ్వకెట్ విజయ్ నాయక్ ను బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ జీ. రామారావు నియ మించారు .. మంగళవారం రంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. తదనంతరం విజయ్ నాయక్ ను న్యాయ వాదుల సమక్షంలో ఘనంగా సన్మానించారు... ఈ సందర్భంగా అడ్వకెట్ విజయ్ నాయక్ మాట్లాడుతూ..భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా నన్ను నియమించినందుకు చాలా సంతోషం గా వుందన్నారు. మోదీ నాయకత్వంలో దేశ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని, పేద ప్రజలకు న్యాయపరమైన సేవలు అందిస్తానని అన్నారు. వచ్చే పార్లమెంటరీ ఎన్నికలో బీజేపీ అధిక మెజారిటీతో గెలవడానికి నిస్వార్థం గా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో పీఠం ప్రదీప్ కుమార్, నరేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ వంశీ కృష్ణ , న్యాయవాదులు మురళి కృష్ణ, ప్రశాంత్,నరేష్, రామ్అర్జున్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ఎంపీ సునీత గెలుపు తథ్యం



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** మల్కాజ్గిరి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విలసాగరం అశోక్ అన్నారు. మంగళవారం శామీర్ పేట్ లో జోరు గా కాంగ్రెస్ ప్రచారం జరుగుతోందని మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక మంచి అవగాహన వచ్చిందని, తప్ప కుండా మల్కాజ్ గిరి ఎంపి గా సునీత మహేందర్ రెడ్డి గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు అశోక్,మహేందర్ యాదవ్,మాజీ సర్పంచ్ బత్తుల కిశోర్ యాదవ్,ఎంపిటిసి దపు సాయి బాబా, కుమ్మరి వెంకటేష్,ఎమ్ ఆంజనేయులు,వంగ నర్సింహా రెడ్డి,సోనీ, అరుణ్ కుమార్, రాందాస్, పాల్గొన్నారు.

# కాళేశ్వరం స్కాంను తొక్కిపెట్టిన కాంగ్రెస్

**ఓటుకు నోటు కేసును తొక్కిపెట్టిన బిఆర్ఎస్ ♦ అవినీతిలో ఆ రెండు పార్టీలు భాగస్వాములే**

**బిజెపి తోనే తెలంగాణకు విముక్తి : విశాల్ జనసభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ**

**సంగారెడ్డి ప్రతినిధి/మెదక్ (జనంసాక్షి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో పెద్ద స్కామ్ చేసిందని కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పిందని, కాళేశ్వరం స్కాం ను కాంగ్రెస్ తొక్కి పెడుతుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసును బిఆర్ఎస్ ప్రభుత్వం తొక్కి పెట్టిందని, కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు ఒకగూటి పక్షులేనని, అవినీతిలో ఆ రెండు పార్టీలు భాగస్వాములే అని దుయ్యబట్టారు. లిక్కర్ స్కామ్ కేసులో టిఆర్ఎస్ నాయకులతో పాటు ఢిల్లీలో కాంగ్రెస్ మిత్రపక్ష నాయకులు ఉన్నారని పేర్కొన్నారు.మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన విశాల్ జనసభ విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికి నమస్కారం.. కేతకి సంగమేశ్వర, ఏడుపాయల దుర్గా అమ్మవారు, బసవేశ్వరునికి నమస్కారం. పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూశారు. కాంగ్రెస్ మళ్లీ పాతరోజులు తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. గతంలో కాంగ్రెస్ చేతిలో దేశం అవినీతిమయం అయిపోయిందని ప్రధానమంత్రి మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ రిజర్వేషన్ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. మోడీ బ్రతికున్నంత వరకు బీసీ, ఎస్సీ , ఎస్టీలకు అన్యాయం జరుగుతే ఊరుకోనని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలకు ప్రధాన మంత్రి స్పందించారు. తాను బతికి ఉన్నంత వరకూ రాజ్యాంగాన్ని కాపాడుతానని, రాజ్యాంగం కల్పించిన దళిత ఓబీసీల రిజర్వేషన్లకు తాను బతికి ఉన్నంత వరకు కట్టుబడి ఉంటానని, నేను ఉన్నంతవరకు రాజ్యాంగం వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లు అమలయ్యే ప్రసక్తి లేదని వ్యాఖ్యానించారు. సమ్మక్క,సారక్క కు భూమి కేటయిస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటం లేదని ఆరోపించారు. సిరిసిల్ల- సిద్దిపేట - మనోహరాబాద్ రైల్వే లైనుకు ప్రభుత్వం అడ్డుగడ్డ వేస్తుందని, బీదర్- అకొల రైల్వే లైన్ కు కృషి చేస్తానని తెలిపారు. మెదక్ - ఎల్లారెడ్డి- బోధన్ - బైంసా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ఆందోల్ నుండి జుక్కల్ - నారాయణఖేడ్ నియోజకవర్గ రోడ్డు విస్తరణ పనులు చేపడతామని అన్నారు. జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ లను భారీ మెజారిటీతో గెలిపించి అప్ కీ బార్ చార్ సౌ పార్ లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్, ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణ తార, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# బద్ధకస్తుడికి బాధ్యతాయుతమైన నాకు పోటీ

**కొండా పొలిటికల్ టూరిస్టు నేను ప్రజాసేవకున్ని**

**చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఫైర్**

**మహేశ్వరం, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మోస్ట్ బద్ధకస్తుడుగా పేరొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, తనకు చేవెళ్ళలో పోటీ ఉంటుందని తాను బాధ్యతాయుతమైన నేత అని ఎంపీ డాక్టర్? జి. రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. బాలాపూర్, బడంగ్‌పేట్, సరూర్‌నగర్ సీఎం రేవంత్ రోడ్ షోలో రంజిత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఏనాడైనా కొండా చేవెళ్ళ ప్రజలతో కలిశారా? వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నారా? అని ప్రశ్నించారు. యావత్ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కాంగ్రెస్ జై కొడుతోందని ఎందుకంటే, ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగింటిని స్థానిక సర్కారు అమలు చేసిందన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు ఇస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్ నాయకత్వంలో తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీలే తమకు పంచ ప్రాణాలున్నారు. బీజేపీ మాత్రం సంక్షేమ పథకాలు మొత్తం తీసేస్తామని చెబుతోందని అందుకే, ఈ ఎన్నికలు పేదల సంక్షేమం వర్సెస్ నో సంక్షేమం అంటూ రంజిత్ రెడ్డి నొక్కి చెప్పారు. ఈ ఎన్నికలు రిజర్వేషన్లు వర్సెస్ నో రిజర్వేషన్లు అని స్పష్టం చేశారు. తన పోరు కొండా విశ్వేశ్వరరెడ్డితోనేనని ఆయన ఒక పొలిటికల్ టూరిస్టు అంటూ ఎద్దేవా చేశారు. ఈ పొలిటికల్ టూరిస్టు ఐదేండ్లు చేవెళ్ళలో కనబడలేదన్నారు. కరోనా సమయంలో ఆయన శానిటైజర్ పూసుకుని ఇంట్లో కూర్చుండని విమర్శించారు. కొండా విశ్వేశ్వరరెడ్డి... ఇప్పుడు గ్రామాల్లో తిరుగుతున్నవ్ కదా...? ఏ గ్రామంలోనైనా తన గురించి అడుగాలని, తాను చేసిన సేవల గురించి ప్రజలను అడుగాలని హితవు పలికారు. వారే ఆయనకు సమాధానం చెబుతారన్నారు. తన మీద కొండా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఎన్నోసార్లు సవాల్ విసిరానని, ఏ చౌరస్తాకొస్తావా? ఈ చౌరస్తాకొస్తావా? అని నిలదీశానన్నారు. కానీ ఇప్పటివరకూ సమాధానం లేదన్నారు. చెయ్యి గుర్తుకు ఓటేసి, తనను ఎంపీగా గెలిపిస్తే, సీఎం రేవంత్‌కు అదనపు బలం వస్తుందన్నారు. దాంతో కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తరని, చేవెళ్లను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తరన్నారు.





# టెన్త్ ఫలితాలలో మెరిసిన శేరిలింగంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విడుదల చేసిన ఎస్ ఎస్ సి ఫలితాలలో భాగంగా శేరిలింగంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలను నమోదు చేశారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ కె. వాణి ప్రసాద్ మాట్లాడుతూ... ఎస్ ఎస్ సి ఫలితాలు తాము అనుకున్న విధంగానే వచ్చాయని, తమ విద్యార్థులు ఉత్తమ గణంగాలను నమోదు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఉత్తమ ప్రతిభగా పరిగణించే 10 జిపిఏ ను 19 మంది విద్యార్థులు, 9.8 మరియు ఆ పైన(9.9) జిపిఏ ను ఏకంగా 39 మంది విద్యార్థులు సాధించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. 9.7 జిపిఏ సాధించినవారు 49 కాగా 9.6, 9.5 జిపిఏ సాధించిన వారు 67 మంది ఉన్నారన్నారు. 9 జిపిఏ నుండి 9.4 మధ్యలో 93 మంది విద్యార్థులు ఉండగా తమ పాఠశాల ఓవరాల్ జిపిఏగా 9 నమోదయిందని తెలిపారు. పాఠశాల ప్రారంభ రోజునుండే వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతోపాటు విషయ అవగాహన, మెరుగైన ఫలితాలను సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, పరీక్షలలో ఉత్తమ మార్కుల సాధనకు ఉపయోగపడే నైపుణ్యాలను వారికి తెలియజెప్పడంతోపాటు వార్షిక పరీక్షల ముందు రోజు వరకు అదే ఒరవడిని కొనసాగించడంతో మంచి ఫలితాల సాధనకు అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ వాణి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం శివరామకృష్ణ, ప్రాంతీయ ఇన్చార్జి పద్మజ, కోఆర్డినేటర్ వెంకట శివ, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, అకాడమిక్ డీన్ శివ నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కెవిఆర్ వెంటే చేవెళ్ల ప్రజలు : సంగీతా రెడ్డి



**హైదరాబాద్, 30 ఏప్రిల్ (జనంసాక్షి) :** చేవెళ్ల ప్రజానీకం అంత బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే నిలిచారని ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని చేవెళ్ల నియోజకవర్గంలోని ధర్మసాగర్, పెద్ద మంగళారం ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి పట్ల ప్రజల్లో సానుకూల వాతావరణం కనిపిస్తుంది అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్ లో కులమతాలకు అతీతంగా ప్రజలంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో చేవెళ్లలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అభివృద్ధి, సంక్షేమం పథకాలు అమలు కాలేదని కొండా సంగీతా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు సాయి శక్తులకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. పెద్ద మంగళారం గ్రామంలో ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంకల్పించారని ఆయన ఎంపీగా ఎన్నిక కాగానే ఇందుకు సంబంధించిన కార్యాచరణ ముందుకు సాగుతుందని సంగీతా రెడ్డి చెప్పారు. స్థానికంగా ఉన్న ఇండ్లు, పెన్షన్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని అర్హులందరికీ వాటిని అందించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## బిజెపితోనే రైతు సంక్షేమం : కొండా



**హైదరాబాద్, 30 ఏప్రిల్ (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీతోనే దేశంలోని రైతు లందరికీ సంక్షేమం దక్కుతుందన్నారు ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్ల పట్టణంలోని కేబీఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన బిజెపి కిసాన్ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. రైతులందరినీ ధనవంతులను చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలు చేపట్టారన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఆ పథకాలను తెలంగాణ రైతాంగానికి అందకుండా కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించిన ఏకైక నాయకుడు మోడీ. ఈయన పథకం ద్వారా రైతుల తమ పంటలను దేశంలో ఎక్కడి కైనా విక్రయించే అవకాశం దక్కించిన ఘనత భారతీయ జనతా పార్టీదినని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. చేవెళ్ల ప్రాంతంలోనూ రైతుల సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని, చేవెళ్లను మిల్లెట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## పది ఫలితాలలో సత్తా చాటిన నాగారం సెరినిటీ



**కీసర, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** సెరినిటీ పాఠశాల ఉత్తమ ఫలితాలకు నిలయమని, కఠోర శ్రమ, అంకితభావమే పదో తరగతి ఫలితాల్లో సెరినిటీ విద్యార్థులు సత్తా చాటారని సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నౌముల వసంత జంగిరెడ్డి అన్నారు. మంగళవారం ఎస్ఎస్‌ఎస్సీ బోర్డు వెలువరించిన ఫలితాల్లో సెరినిటీ పాఠశాల విద్యార్థుల 10/10 జీపీఏ సాధించి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా జంగిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుతే, బంగారు భవిష్యత్తు వారి సొంతమవుతుంది అన్నారు. అన గజేంద్ర, అశోక్ కుమార్ బారిక్, హేమంత్ కుమార్ శర్మ, గౌతమి, జ్యోతిక 10జీపీఏ సాధించగా, ప్రణీత్ రెడ్డి, రమ్యశ్రీ 9.8 రాగా, 61 విద్యార్థులు ఏ1 గ్రేడ్ ఉత్తీర్ణత సాధించి సెరినిటీకి సాటి ఎవ్వరు లేరని నిరూపించారు. అనంతరం కరస్పాండెండ్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు.



# బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి ప్రచారంలో ఎక్కడ?

- ప్రచారం కంటే కార్యకర్తల సమన్వయంతోనే కాలయాపాన్నా ?

**శంషాబాద్, ఏప్రిల్ 30 (జనంసాక్షి )**

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంటే, చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ప్రచారం ఎక్కడ అంటూ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు నిలదీస్తున్నారు, కాంగ్రెస్, బిజెపి ప్రముఖ నాయకులు ప్రచారంలో దూసుకుపోతుంటే బి ఆర్ ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కనిపించకపోవడంతో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అసహనానికి లోనవుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టి తెలంగాణలో పార్లమెంట్ నియోజకవర్గాలను చుట్టేస్తుంటే, బిజెపి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు తెలంగాణలో పాగా వేసి ప్రచారాన్ని ముమ్మరం చేస్తుంటే, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాలతో కాలయాపన చేస్తున్నట్టు కనిపిస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే నాలుగు నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీ లపై ప్రశ్నించలేకపోతున్నారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై పోరాటం చేయలేకపోతుందని ప్రజల అనుమానం వ్యక్తం వ్యక్తప రుస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించలేకపోతున్నారు. టికెట్టు కన్ఫర్మ్ అయి బీఫామ్ ఇచ్చిన తర్వాత కూడా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కనిపించకపోవడంతో పత్యర్థులు బిఆర్ఎస్ పార్టీ తో మాకు పోటీ లేదని ఎద్దేవా చేస్తున్నారని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆందోళన కలిగిస్తున్న విషయం. ప్రచారంలో జోరు కనిపించకున్నా కార్యకర్తలు సమన్వయపరచడంలో బిఆర్ఎస్ పార్టీ ముందు ఉంది, పార్టీ కార్యకర్తల్లో సంతృప్తి కనిపిస్తుంది, కానీ ఎక్కడో తెలియని ఆవేదన పార్టీ కార్యకర్తలు కట్టొచ్చినట్టు తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ లో క్యాడర్ ప్రజాప్రతి నిదులు ఉన్నా ప్రచారానికి ఎందుకు జెంకుతున్నారు అనే ప్రశ్న కార్యకర్తల్లో మెదులుతుంది. చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికలలో పట్టు సాధించింది. స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసింది. మరోసారి చేవెళ్ల పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని నాయకులు కార్యకర్తలు ఉత్సాహపడుతుంటే, కానీ అందుకు ఎంపీ అభ్యర్థి ప్రచారానికి రాకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే తోని ప్రచారాన్ని కొనసాగిస్తారా లేదా అనేది ఇంకొన్ని రోజుల్లో తేలిపోతుంది.



# బొడ్రాయి ప్రతిష్ట గ్రామానికి రక్ష

**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు ఏప్రిల్ 30(జనంసాక్షి) :**
బొడ్రాయి ప్రతిష్టతో గ్రామానికి రక్షణ కలగాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు మండల జిన్గుర్తి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపనతో గ్రామానికి రక్షణ కలగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామప్రజలు తదితరులు ఉన్నారు.





# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కుర్మిద్ద బస్టాండ్ దగ్గర చలివేంద్రం ప్రారంభం : సెక్రెటరీ అనిల్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 30(జనం సాక్షి)**
గ్రామంలోని ప్రజలంతా చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెక్రెటరీ అనిల్ రెడ్డి కోరారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద బస్టాండ్లో పంతం మధు యాదవ్ సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సెక్రెటరీ ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామ యువకులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని తెలిపారు. ఎండాకాలంలో వడదెబ్బ తవలకొండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# విజయవాడ రూట్లో మరిన్ని బస్సులు: ఆర్టీసీ

**హైదరాబాద్,ఏప్రిల్30:** ప్రయాణికులకు టిఎస్ ఆర్టీసీ మరో శుభవార్త చెప్పింది. ఈ మేరకు హైదరాబాద్- టు విజయవాడ రూట్లో ప్రయాణించే వారి కోసం ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సును అందుబాటులో తీసుకొచ్చినట్లుగా టిఎస్ ఆర్టీసి వెల్లడించింది. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా హైదరాబాద్- టు విజయవాడ మార్గంలో ప్రతిరోజు 120కి పైగా బస్సులను సంస్థ నడుపుతోంది. అదేవిధంగా బస్సుల్లో ముందస్తుగా రిజర్వేషన్ చేసుకునే వారికి 10 శాతం డిస్కౌంట్ను సంస్థ కల్పించింది.ఆ రాయితీ రిటర్న్ జర్నీకి కూడా వర్తిస్తుందని ఆర్టీసి అధికారులు తెలిపారు. టిఎస్ ఆర్టీసి బస్సుల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని ఆర్టీసి ఎండి సజ్జనార్ ట్విట్టర్లో పోస్ట్ షేర్ చేశారు. అందులో లహరి ఏసి స్లీపర్ 2, నాన్ ఏసి స్లీపర్ కమ్ సీటర్ 2, గరుడ 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 బస్సులు ఉన్నాయి.

# మల్కాజ్గిరి ఎంపీ సీటు బిఆర్ఎస్దే విజయం

**మండల యూత్ అధ్యక్షులు బిఎన్ఆర్**

**శామీర్ పేట్ (జనం సాక్షి ):** మంగళవారం రోజు ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మలక్ పేట్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్లుభాయి, యూత్ అధ్యక్షులు బి నర్సింహా రెడ్డి , మాజీ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి,వంగ వెంకట్ రెడ్డి, హనుమాన్ దాస్, నర్సింగ్ రావు, రవీందర్, పాలుగోన్నారు.

# ఎస్ఆర్ డిజి విద్యార్థుల ప్రభంజనం

**మల్కాజిగిరి,ఏప్రిల్30(జనంసాక్షి)**
ఏఎస్ రావు నగర్ లోని ఎస్ఆర్ డీజీ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యున్నత స్థాయిలో 10:10 సిజిపిఏ ఉత్తీర్ణతను సాధించి ప్రభంజనాన్ని సృష్టించారని పాఠశాల ప్రిన్సిపల్ సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. 10:10 సీజీపీఏలో నలుగురు విద్యార్థులు,9.8 తో ఐదుగురు విద్యార్థులు 9:7 తో తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. తమ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గురువులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని తాము ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటు హక్కు .. అందరి బాధ్యత

లోక్సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నియోజకవర్గంలో 22 లక్షల 17 వేల 94 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. ఇందులో 11,25,310 మంది పురుషులు, 10,91,587 మంది స్త్రీలు, కాగా, 107 మంది ట్రాన్స్జెండర్స్ ఉన్నట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 57 మంది నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రుటినీలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 19 మందిని రిజెక్ట్ చేసినట్టు వివరించారు. 8 మంది నానినేషన్ను ఉపసంహరించుకున్నట్టు చెప్పారు. హైదరాబాద్ పరిధిలో 1944 పోలింగ్ కేంద్రాలు, 807 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. 85 ఏండ్లు పైబడిన ఓటర్ల కోసం హెూమ్ ఓటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. హెూమ్ ఓటింగ్ మే 3, 4వ తేదీలలో నిర్వహిస్తామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం బ్యాలెట్ పేపర్స్ ప్రింటింగ్ అవుతున్నట్టు చెప్పారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కోసం 203 సెక్టోరల్ ఆఫీసర్స్ను నియమించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటింగ్లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత, తాసిల్దార్ జాహురుద్దీన్ పాల్గొన్నారు.

# గేమింగ్ స్థావరంపై దాడి

**9మంది అరెస్ట్..62వేలు స్వాధీనం**

**హైదరాబాద్,,ఏప్రిల్30(జనంసాక్షి)**
హైదరాబాద్ లో గేమింగ్ స్థావరాన్ని మాదాపూర్ ఎస్ఓటి బృందం గుట్టు రట్టు చేసింది. ఖాజాగూడలో లేడి డాన్ మాధవి నిర్వహిస్తున్న గేమింగ్ స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. గేమింగ్ ఆడుతున్న 9 మంది అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి 62 వేల నగదు, 11 మొబైల్ ఫోన్లు, 5 సెట్స్ ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. గేమింగ్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ లో వ్యాపారస్తులే టా÷-గ్గ÷ట్ చేసుకొని ఆమె గేమింగ్ నడుపుతోంది. వ్యాపారస్తులకు లేడి కిలాడీ వల వేసి గేమింగ్ ఆటలోకి దింపుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు మూడు ముక్కలాట గేమింగ్ రన్ చేస్తోంది. ఒక్కొక్క ఆట కు వేయి రూపాయలు వసూలు చేయడంతో వ్యాపారస్తులు లక్షలు పోగొట్టుకుంటున్నారు. గేమింగ్ తో పాటు ఆట, పాటతో వ్యాపారస్తులను మత్తులో ముంచుతుందని పోలీసులు వెల్లడించారు.

# 'పది' ఫలితాల్లో హైదరాబాద్కు 30వ స్థానం

**6.76 శాతం ఉత్తీర్ణత నమోదు**

**మే 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

**సిటీబ్యూరో:** పది ఫలితాల్లో హైదరాబాద్కు నిరాశనే ఎదురైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఫలితాల్లో 30వ స్థానంలో నిలిచింది. హైదరాబాద్లో మొత్తం 86.76 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో బాలికలే ముందంజలో ఉన్నారు. బాలికలు 89.90 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా బాలురు 83.41 శాతం ఉత్తీర్ణత నమోదైంది. హైదరాబాద్లో 73,202 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా.. 63,511 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 91.01 శాతం ఉత్తీర్ణతను సాధించగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 89.61శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు.

